epaper.manachourasta.com

# మన చౌరాస్తా
తెలుగు దినపత్రిక


మల్లన్నకు అభరణాలు 2లో.

సంపుటి : 01 | సంచిక : 09 | ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | శుక్రవారం, 05 డిసెంబర్ 2025 | పేజీలు : 4



## తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాణహితచేవెళ్ల
# ప్రాజెక్ట్ కట్టి తీరుతాం

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**ఆదిలాబాద్, మన చౌరాస్తా :** ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్టుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాల పర్యటనలో భాగంగా గురువారం సిఎం రేవంత్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా రూ.18.7 కోట్ల అభివృద్ధి పనులకు సిఎం శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా ప్రియదర్శిని మైదానంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలనవిజయోత్సవ బహిరంగ సభలో సిఎం మాట్లాడుతూ.. ‘‘రెండేళ్లుగా ఒక్క రోజు కూడా సెలవు తీసుకోకుండా పనిచేస్తున్నా. రెండేళ్ల క్రితం ఓటును ఆయుధంగా మార్చి నిరంకుశ ప్రభుత్వాన్ని సాగనంపారు. ప్రజలు తెచ్చుకున్న ప్రజా ప్రభుత్వం రెండేళ్లు పూర్తిచేసుకుంటోంది. సంక్షేమంఅభివృద్ధి రెండుకళ్లుగా భావిస్తూ ముందు కెళ్తున్నాం. తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాణహితచేవెళ్ల ప్రాజెక్ట్ కట్టి తీరుతాం. ఈ ప్రాంతంలో అపారమైన సున్నపు గనులు ఉన్నాయి. ఇక్కడ సిమెంట్ కంపెనీని మళ్లీ ప్రారంభిస్తాం. ఏడాదిలో ఆదిలాబాద్‌లో ఎయిర్‌పోర్ట్ పనులు ప్రారంభిస్తాం. ఎర్ర బస్సు రావడం కష్టమనుకున్న ఆదిలాబాద్‌కు ఎయిర్‌బస్ తీసుకొస్తున్నాం. అత్యంత వెనకబడిన ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటా’’ అని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## క్వాంటం సిటీగా
# హైదరాబాద్

- దేశంలోనే తొలిసారిగా “లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ”
- స్టార్టప్స్, ఇన్నోవేషన్స్ కోసం ప్రత్యేకంగా “ఫండ్స్ ఆఫ్ ఫండ్స్”
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి



2లో






# క్వాంటం సిటీగా హైదరాబాద్

- దేశంలోనే తొలిసారిగా "లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ"
- స్టార్టప్స్, ఇన్నోవేషన్స్ కోసం ప్రత్యేకంగా "ఫండ్స్ ఆఫ్ ఫండ్స్"
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడి

**హైదరాబాద్, మన చౌరాస్తా :** ''క్వాంటం సిటీ''గా హైదరాబాద్ ను తీర్చిదిద్దేలా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ''క్వాంటం టెక్నాలజీ''లో తెలంగాణ ను గ్లోబల్ లీడర్ గా మార్చేలా నిపుణులు, పరిశ్రమల భాగస్వామ్యంతో దేశంలోనే తొలిసారిగా ''లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ''ని రూపొందించామన్నారు. గచ్చిబౌలిలోని ''ఐఐటీ హైదరాబాద్''లో ''నీతి ఆయోగ్ రోడ్ మ్యాప్ ఫర్ క్వాంటం %% తెలంగాణ క్వాంటం స్ట్రాటజీ''ని గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అప్పట్లో విద్యుత్, ఇంటర్నెట్ లాంటి ఆవిష్కరణలు ప్రపంచం రూపురేఖలు మార్చాయన్నారు. అదే తరహాలో రాబోయే రోజుల్లో క్వాంటం టెక్నాలజీ కూడా అనేక మార్పులకు శ్రీకారం చుట్టబోతుందన్నారు. ఏఐ, క్వాంటం టెక్నాలజీ తదితర కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ లో తెలంగాణను గ్లోబల్ లీడర్ గా మార్చేలా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ''లాంగ్ టర్మ్ క్వాంటం స్ట్రాటజీ''లో భాగంగా రీసెర్చ్ ఇన్ఫాస్ట్రక్చర్, సైబర్ సెక్యూరిటీ, లైఫ్ సైన్సెస్ యాక్సిలరేషన్, టాలెంట్ పైప్‌లైన్ తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. క్వాంటం సెన్సింగ్, సెక్యూరిటీ, కమ్యూనికేషన్, క్వాంటం కంప్యూటింగ్ లో ఆర్అండ్ డీ, ఇన్నోవేషన్స్ ను ప్రోత్సహించేలా రూపొందించిన ఈ పాలసీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఒక రోల్ మోడల్ గా నిలుస్తుందన్నారు. ఇది కేవలం తమ ప్రభుత్వం రూపొందించిన ఒక పాలసీ మాత్రమే కాదని, క్వాంటం టెక్నాలజీలో దేశానికి దిశా నిర్దేశం చేసే ''డైరెక్షన్'' అని అన్నారు. ఈ టెక్నాలజీ లో దేశానికి ఒక బెంచ్ మార్క్ సెట్ చేసేలా ప్రత్యేకంగా ''సెంటర్ ఆఫ్ ఎక్సెలెన్స్''కు కూడా శ్రీకారం చుట్టామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి స్టార్టప్స్, కొత్త ఆలోచనలకు భరోసానిచ్చేలా ''ఫండ్స్ ఆఫ్ ఫండ్స్''ను ప్రారంభించబోతున్నట్లు చెప్పారు. ''ఇండస్ట్రీ డే'' పేరిట ప్రతి వారంలో ఒకరోజు అధికారులు, ప్రతి నెలలో ఒక రోజు సంబంధిత మంత్రి పారిశ్రామికవేత్తలతో ప్రత్యేకంగా సమావేశమవుతారన్నారు. పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లు, పరిష్కార మార్గాలు, రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం అనుసరించాల్సిన వ్యూహాలపై సలహాలు, సూచనలు స్వీకరిస్తారన్నారు. కార్యక్రమంలో నీతి ఆయోగ్ సీఈవో బీవీఆర్ సుబ్రహ్మణ్యం, మెంబర్ డా. వీకే సారస్వత్, దేబ్ జానీ ఘోష్, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

## బచ్చన్నపేట సర్పంచి అభ్యర్థి పైసా రాజశేఖర్



**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ పదవికి పైసా రాజశేఖర్ బరిలో దిగడంతో స్థానిక రాజకీయాలు కాసింత కదిలిపోయాయి. గ్రామ సమస్యల పరిష్కారమే తన లక్ష్యమని ప్రకటించిన ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం ప్రారంభించడంతో గ్రామంలో చర్చలు జోరందుకున్నాయి. గ్రామంలో ఏళ్లుగా కొనసాగుతున్న అండర్ డ్రైనేజీ సమస్యలు, రహదారి పనులు, డ్రైనేజీ ఇబ్బందులు, ఎద్దుగూడెం బీట్ రోడ్డు ప్రభుత్వ పథకాల అమలు వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుని పనిచేస్తానని పైసా రాజశేఖర్ హామీ ఇస్తున్నారు. గ్రామ అభివృద్ధి పారదర్శక పాలనతోనే సాధ్యమని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేస్తున్నారు. యువత, మహిళల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి పెట్టి బచ్చన్నపేట ను ఆదర్శ గ్రామంగా మార్చడం తన లక్ష్యమని ప్రచారంలో తెలియజేస్తున్నారు. మరోవైపు గ్రామంలో ఉన్న వర్గాలు, స్థానిక నేతలు ఎవరి వైపు మొగ్గు చూపుతారన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఎవరి నోట విన్నా పైసా రాజశేఖర్ గెలుపు మాటే వినిపిస్తోందని, ఆయన రంగ ప్రవేశం సర్పంచ్ ఎన్నికలకు కొత్త ఊపు తెచ్చిందని గ్రామస్తులు చెబుతున్నారు. మరియు యువకుల కు అవకాశం కల్పిస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.



# ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన

**కొమురవెల్లి, మన చౌరాస్తా :** మండలంలోని ఐనాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి గజ్వేల్ ట్రాఫిక్ ఎస్ఐ నిరేష్ అవగాహన కల్పించారు. రోడ్డుపై నడిచేటప్పుడు ఎప్పుడూ ఎడమవైపే నడవాలని, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఏర్పాటు చేసిన సిగ్నల్స్ ను గమనిస్తూ ప్రయాణించాలని పేర్కొన్నారు. 18 సంవత్సరాల నిండిన తర్వాత మాత్రమే డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలిన్నారు. విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్నకు బంగారు ఆభరణాలు బహుకరణ



కొమురవెల్లి, మన చౌరస్తా : శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయానికి కొమురవెల్లి మండలంలోని గురువన్న పేట కు చెందిన పబ్బోజు శ్రీకాంత్ తండ్రి బాలాచారి సుమారు 10 గ్రాముల బంగారు ఆభరణాలు (స్వామివారికి కోరమీసం మరియు అమ్మ వాళ్లకు ముక్కుపుడకలు) విరాళంగా ఇచ్చారు ఈ సందర్భంగా ఈవో టంకశాల వెంకటేష్ వారికి తగు రసీదు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మహదేవుని మల్లికార్జున్ ఆలయ పర్యవేక్షకులు నీల శేఖర్ అకౌంటెంట్ శంకర్ తదితరులు ఉన్నారు



# సర్పంచ్‌లు పారదర్శక పాలన అందించాలి

**భూపాలపల్లి, మన చౌరాస్తా :** సర్పంచ్ లు గ్రామాలల్లో ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టి పారదర్శక పరిపాలనతో గ్రామాభివృద్ధికి సేవ చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొత్తగా ఏకగ్రీవమైన సర్పంచ్ లకు సూచించారు. గురువారం నాడు భూపాలపల్లి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను గణపురం మండలం బుద్దారం ఏకగ్రీవ సర్పంచ్ విడిదినేని శ్రీలత అశోక్, పన్నెండు మంది ఏకగ్రీవ వార్డు సభ్యులు, రేగొండ మండలం కొత్తపల్లి (బీ) గ్రామ ఏకగ్రీవ సర్పంచ్ బూతం రజిత రమేష్ లు మర్యాదపూర్వకంగా పూల బొకేలు అందించి కలిశారు. అనంతరం ఎమ్మెల్యే సర్పంచ్ లకు శాలువాలు కప్పి, స్వీటు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ ప్రజల ఐక్యతతో, అభివృద్ధి లక్ష్యంతో ఏకగ్రీవంగా సర్పంచ్ లను ఎన్నుకోవడం సంతోషమన్నారు. ఈ నిర్ణయం.

# సెంటిమెంట్‌తో రెచ్చగొడున్నరు

## టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**హైదరాబాద్, మన చౌరాస్తా :** సెంటిమెంట్ రగిల్చి లబ్ధి పొందేందుకు బిఆర్ఎస్ యత్నిస్తోందని టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. హిల్ట్ పాలసీ ద్వారా భూముల ధరలు తగ్గుతాయని, సామాన్యులకు భూముల ధరలు అందుబాటులో వస్తాయని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కొణిజేటి రోశయ్య, ఎస్పి బాలసుబ్రహ్మణ్యం ఒక ప్రాంతానికి చెందిన వారు కాదని, ఈ దేశానికి వారు సంపద అని కొనియాడారు. ఎస్పి బాలసుబ్రహ్మణ్యం విగ్రహం రవీంద్రభారతిలో ఉంటే తప్పేంటి? అని మహేష్ ప్రశ్నించారు. బిజెపి కోసమే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పనిచేస్తున్నారని, కాలుష్యరహితంగా హైదరాబాద్ మారుతుందని తెలియజేశారు. అవినీతికి అలవాటు పడిన మాజీ సిఎం కెసిఆర్ కుటుంబానికి తమ ప్రభుత్వం ఏం చేసినా అవినీతి అంటూ విమర్శించడం అలవాటుగా మారిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.